



ఉచిత వైద్య శిబిరం అభినందనీయం

ప్రజాశక్తి-నెల్లూరు:స్థానిక కొండాయపాలెం గేట్ సెంటర్, శ్రీ రాధాకృష్ణ ధ్యాన మందిరంలో శుక్రవారం, గీతా వైభవ్ ట్రస్ట్, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, శ్రీసాయి యోగ ధ్యాన మందిరం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గీతా ప్రబోధక్ ట్రస్ట్ చైర్మన్, బ్రహ్మశ్రీ నజీర్ బాషా, గురూజీ ప్రారంభించి మాట్లాడారు. గీతా జయంతి సందర్భంగా జరిగిన కార్యక్రమంలో గీతా వైభవ్ ట్రస్టు సలహా కమిటీ సభ్యుడు నరసాపురం ప్రసాద్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు.కార్యక్రమంలో జిల్లా పిహెచ్‌పి నాయకులు శాఖవరపు వేణుగోపాల్, గోరంట్ల శేషయ్య, నరసాపురం ప్రసాద్, దేవరకొండ శ్రీనివాసులు పాల్గొన్నారు.



మందులు అందజేస్తున్న దృశ్యం

భూ మార్కెట్ విలువల్లో మార్పులు..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి:రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విద్యుత్ ఛార్జీలు పెంచి దీపావళి కానుక ఇచ్చింది.

రాష్ట్ర ప్రభుత్వం ఆదాయం పెంచుకునే పనిలో పడింది. అందులో భాగంగా భూ మార్కెట్ విలువలు పెంచేందుకు సన్నాహాలు చేసింది. ఇప్పటికే రెండు సార్లు జెసి కార్తిక్‌తో చర్చించిన, రిజిస్ట్రేషన్ అధికారులు , శుక్రవారం మరోసారి కలిశారు. జిల్లా వ్యాపితంగా 10 నుంచి 25 శాతం మార్కెట్ విలువలు పెంచే లా చర్యలు తీసుకుంటున్నారు. జనవరి ఒకటో తేదీ నుంచి అమల్లోకి రానుంది. బహిరంగ మార్కెట్‌లో భూ ధరలు భారీగా పెరిగాయి. ప్రభుత్వం మాత్రం నాలుగు సంవత్సరాల నుంచి పెంచలేదని తెలిసింది. జిల్లా వ్యాపితంగా రిజిస్ట్రేషన్ శాఖ నుంచి ప్రభుత్వానికి ప్రతేడాది సుమారు రూ.100 కోట్లు ఆదాయం వస్తుంది. ప్రస్తుతం పెంచనున్న మార్కెట్ మార్పుల్లో రూ.40 నుంచి రూ. 40 కోట్లు అదనపు ఆదాయం వస్తే అవకాశాలున్నాయి. సంపద సృష్టిస్తామని చెప్పిన ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపేందుకు సిద్ధమైందన్న విమర్శలొస్తున్నాయి.

నూతన సంవత్సరం సందర్భ ంగా జనవరి 1న భూములు, స్థలాల మర్కెట్ విలువలు పెంచి ఆదాయం



పెంచుకోడానికి పక్కా వ్యూహం పన్నింది. ప్రతేడాది భూముల కు మార్కెట్ విలువలు పెంచుతారు. తహసీల్దా రులు, ఆర్డీఓలు, రెవెన్యూ అధికారులతో చర్చించి భూముల, ఇంటి స్థలాల మార్కెట్ విలువ పెంచాల్సి ఉంటుంది. నాలుగు సంవత్సరాల నుంచి ఇది జరగలేదు. ఇటీవల స్పెషల్ రివిజన్ జరిగింది. అందులో కొన్నిచోట్ల మార్కెట్ విలువ పెంచారు. జనరల్ రివిజన్ జరిగినా మాత్రం నాలుగు సంవత్సరాలు గడిచినట్లు రిజిస్ట్రేషన్ అధికారులు తెలిపారు. గతంలో చదరపు గజం స్థలం మార్కెట్ విలువ రూ.4500 ఉంటే దానిని రూ.5000 లకు పెంచుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ ప్రాంతాల వరకు వివిధ కేటరిగిల కింద ధరల పెంచడానికి అధికారులు సిద్ధమయ్యారు. శుక్రవారం జాయింట్ కలెక్టర్ కార్తిక్ రిజిస్ట్రేషన్ అధికారులతో కలెక్టరేట్‌లో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. బహిరంగ మార్కెట్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారులు అడ్డూ అదుపు లేకుండా రేట్లు పెంచుకుంటున్నారు. సాధారణ, మధ్యతరగతి, ఉద్యోగస్తులు సొంత ఇంటి కోసం స్థలం కొనుగోలు చేయా లంటే భయపడిపోతున్నారు. రిజిస్ట్రే షన్ సమయంలో ప్రభుత్వ మార్కెట్ ధర ప్రకారమే ప్రభుత్వానికి చెల్లిస్తారు. ఇప్పుడు ప్రభుత్వం మార్కెట్ ధరలు పెంచడానికి సిద్ధం కావడంతో ప్రజలు కూటమి ప్రభుత్వంపై గుర్రుగా ఉన్నారు. ఆదాయం పెంచుకోడానికి ప్రభుత్వం అనేక మార్గాలుండగా భూముల మార్కెట్ విలువ పెంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నెల్లూరు నగరంలో ట్రంకురోడ్డు ప్రాంతంలో చదరపు గజం స్థలం గతంలో రూ.46 వేలు ఉంటే, ఇప్పుడు అది రూ.51 వేల కు పెరగనుంది. గ్రామీణ ప్రాంతాలు పరిశీలిస్తే పొట్టేపాళెంలో రూ.2500 నుంచి రూ.3250 కి పెరగనుంది.బుజబుజ నెల్లూరులో రూ.3700 నుంచి రూ.5 వేలకు, కావలిలో రూ.30 వేల నుంచి రూ.35 వేలకు, కోవూరులో రూ.3500 నుంచి రూ.4 వేలకు, ఆత్మకూరులో రూ.5 వేల నుంచి రూ.6 వేలకు, ముత్తుకూరులో రూ.10 వేల నుంచి రూ. 11,500 లకు పెంచ

- ◆ జనవరి 1 నుంచి అమలు
- ◆ ఆదాయం పెంచుకునే దిశగా ప్రభుత్వం
- ◆ 10 నుంచి 25 శాతం పెంపు

నున్నట్లు తెలుస్తోంది. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు పెరుగుతుండడంతో భూములకు భారీగా విలువ పెరిగింది. నెల్లూరు, కోవూరు, బుచ్చి, కావలి, ఆత్మకూరు, ఉదయగిరితోపాటు అనేక ప్రాంతాల్లో ఎకరా భూమి లక్షల్లో పెరిగి పో యాయి. దీనిపైనా రిజిస్ట్రేషన్ అధికారులు ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్లారు, రాష్ట్ర కేంద్రం నుంచి 10 నుంచి 25 శాతం వరకు భూముల విలువ పెంచాలని ఆదేశాలు వచ్చినట్లు తెలిసింది. ప్రభుత్వం ప్రకటించిన ఆరు పథకాలు అమలు అంతంత మాత్రంగా ఉన్నాయి. సంపద సృష్టిసారని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడును ఎన్నుకుంటే భారాలు మోపుతున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల విద్యుత్ ఛార్జీల బిల్లులు భారీగా పెరిగాయి. ట్రూఅప్ ఛార్జీలతోపాటు వివిధ రకాల ఛార్జీలు మోపారు. ట్రాఫిక్ పన్నుల భారాలు పెంచడానికి సిద్ధపడు తున్నారు. ఇప్పుడు భూముల మార్కెట్ విలువ పెంచడం పట్ల ప్రజలు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు..



మాట్లాడుతున్న డిఎస్‌పి

గంజాయి అమ్మకం దారులు అరెస్ట్

- 5మొబైల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లు,

- రెండున్నర కేజీ గంజాయి స్వాధీనం

ప్రజాశక్తి-కావలి :నెల్లూరు జిల్లా కావలి 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పి. జి. కాలేజీ వద్ద విద్యార్థులకు అక్రమంగా గంజాయి అమ్ముతున్న ఏడుగురు నిందితులను శుక్రవారం సి.ఐ. వి.గిరిబాబు, తన సిబ్బందితో కలిసి పట్టుకున్నారు. వారి నుంచి 55వేల రూపాయలు విలువ చేసే రెండున్నర కేజీల గంజాయిని, 5 సెల్ ఫోన్లు, 2 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు కావలి డి.ఎస్.పి. శ్రీధర్ తెలిపారు. శుక్రవారం కావలి డి.ఎస్.పి. కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2వ పట్టణ పోలీసులు 1.కారంశెట్టి సుధాకర్, 2.షేక్ మస్తానమ్మ, 3.షేక్. గౌస్ బాషా, 4.షేక్. మీరాబీ, 5.దగ్గు దిన అబ్బయ్య, 6.షేక్. గౌస్ బాషా,7. షేక్. రసూల్ అనే 7 గురు నిందితులు రాజమండ్రి దగ్గర దారావద అనే గ్రామంలోని ఓ వ్యక్తి దగ్గర గంజాయిని కొనుగోలు చేసి కావలి ఎస్‌విపియస్ పి.జి. కాలేజీ వద్ద అమ్ముతుంటారని తెలిపారు. ఎస్.పి. శ్రీకాంత్ ఆదేశాలమేరకు, డి.ఎస్.పి. శ్రీధర్ ప్రోత్సాహం ప్రకారం కావలి 2 వ పట్టణ సి.ఐ. గిరిబాబు, తనసిబ్బందితో కలిసి నిందితులను అరెస్ట్ చేశారన్నారు. వారిని రిమాండుకు పంపుతున్నట్లు తెలిపారు.నిందితుల్లో నలుగురు కావలికి చెందినవారు. ముగ్గురు ప్రకాశం జిల్లా కు చెందిన వారని తెలిపారు.రి

అమిత్‌షా క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-నెల్లూరు:రాజ్యసభలో 75 సంవత్సరాల రాజ్యాంగ దినోత్సవం చర్చ సందర్భంగా కేంద్రంలోని హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవహేళనచేస్తూ మాట్లాడడాన్ని నిరసిస్తూ కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం, దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నెల్లూరులోని అంబేద్కర్ భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కెవిపిఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నేపాటి రఘురామయ్య, ఆలూరి తిరుపాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం. పుల్లయ్యలు మాట్లాడుతూ అంబేద్కర్‌ను అవమానించడం అంటే భారతదేశ రాజ్యాంగాన్ని అవమానించడమేనని రాజ్యాంగం పై ప్రమాణకం చేసి హోం మినిస్టర్ గా కొనసాగుతున్న అమిత్ షా తన మనువాద రాజ్యాంగ భావజాలాన్ని అమలు చేసే దానిలో భాగంగానే ఈ రకంగా మాట్లాడారని, దీనిని సమర్థిస్తూ దేశ ప్రధాని మోడీ వంత పాడుతున్నారన్నారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా అధ్యక్షులు కొన్నుగడ్డ వెంకమరాజు, శ్రీపతి వెంకయ్య, బత్తు పెద్దయ్య, సిఐటియు నాయకులు అల్లాడి గోపాల్, ఆవాజ్ నాయకులు షేక్ రషీద్, ఎస్కె గౌస్, వర్తి సంఘాల నాయకులు గుంజి దయాకర్, బిటిఏప్ నాయకులు నూకలపాటి రమణయ్య, దళిత సంఘాల నాయకులు సిహెచ్ దళిత బాబు, పల్లం వెంకయ్య, సిహెచ్ జాషువా, కొప్పాల రఘు, ఐ.మదన్ మిశ్రా, వై శ్రీనివాసులు, దారా కోటయ్య, మేరుగా పెంచలయ్య, టి. ప్రభాకర్, గోడ రమణయ్య, వెంకయ్య, కర్నాటి శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-నెల్లూరు



మాట్లాడుతున్న నాయకులు



నినాదాలు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అత్యున్నత స్థానమైన పార్లమెంట్ సాక్షిగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు కె. సంజయ్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఇందిరా భవన్ లో జిల్లా డిసిసి అధ్యక్షుడు చేవూరు దేవకుమార్ రెడ్డి పిలుపుమేరకు బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నాయకులు నిరసన వ్యక్తం తెలిపారు. మీడియా ఇన్‌ఛార్జ్ కె.సంజయ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం పైనే అన్ని వ్యవస్థలు నడుపుతూ ఆయన గురించి మాట్లాడటం చాలా దారుణమన్నారు. తక్షణమే జాతికి క్షమాపణ చెప్పి అమిత్ షా హోం మినిస్టర్ పదవికి రాజీనామా చేయాలని ఏటూరి శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి, అల్లావుద్దీన్, మోహన్, శ్రీరాములు, యువజన కాంగ్రెస్ పప్పర్తి గణేష్, సేవాదళ్ సుజాత, సుధీర్,ఇర్ఫాన్,బద్రి, రాజేష్, పాల్గొన్నారు.

వైసిపి నాయకులకు జిల్లా స్థాయి పదవులు

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు నియోజకవర్గం నుంచి సీనియర్ వైసీపీ నాయకులకు జిల్లా స్థాయి పదవులు ఇచ్చి గౌరవించిన మాజీ ముఖ్యమంత్రివర్యులు, పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, వైసిపి జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డికి, కందుకూరు నియోజకవర్గం వైసిపి ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్‌కు ఇరువురు ధన్యవాదాలు తెలియజేశారు. వైఎస్ఆర్ ఇంటెలెక్చువల్ విభాగానికి జిల్లా అధ్యక్షునిగా రావులకొలు.బ్రహ్మానందం, వైఎస్ఆర్ సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షునిగా కంపరాజు సాంబశివరాజు లను నియమించి నందులకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ మాపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను నెరవేరుస్తా మన్నారు. అవకాశం కల్పించిన బుర్రా మధుసూదన్ యాదవ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.



రావులకొల్లు బ్రహ్మానందం



కంపరాజు సాంబశివరాజు

కెనరా బ్యాంక్ ఆధునికీకరణ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

:మండలంలోని కోడూరు కెనరా బ్యాంకు ఆధునికీకరణ శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈ మేర కు తిరుపతి సర్కిల్ హెడ్ ఐ. పాండురంగ మితాంత్య, నెల్లూ రు రీజనల్ అసిస్టెంట్ మేనేజర్ ఆదారి నాగరా జులు బ్యాంక్ భవన ఆ ధునికరణ పనులను ప్రారంభిం చా రు. దీనికి ముందు బ్యాంక్ అధికా రులు పూజా కార్యక్రమాలు నిర్వ హించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ శివకుమార్ మాట్లాడుతూ

హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం:మాలకొండ హుండీల ఆదాయం రూ.1,05,93411 వలేటివారిపాలెం మండలంలోని మాలకొండ లక్ష్మీనరసింహ స్వామికి భక్తుల నుండి 14 శనివారాలకు హుండీల ద్వారా రూ.1,05,93411 ఆదాయం లభించినట్లు ఆలయ ఉప కమిషనర్ సాగర్ బాబు ఒక ప్రకటనలో తెలిపారు. మాలకొండలోని కళ్యాణ మండపంలో శుక్రవారం కందుకూరు గ్రూప్ టెంపుల్ కార్య నిర్వహణ అధికారి , వివిఎల్ రవీంద్రనాథ్ పర్యవేక్షణలో శుక్రవారం హుండీల లెక్కింపు కార్యక్రమం జరిగింది. ఆ లెక్కింపులో పైన సూచించిన నగదుతో పాటు 345 గ్రాములు బంగారం, 2 కేజీల 20 గ్రాములు వెండి, 152 యూఎస్ డాలర్లు,10 కెనడా డాలర్లు60 ఇంగ్లాండ్ ఫౌండ్స్ లబించినట్లు ఆలయ ఉప కమీషనర్ సాగర్ బాబు తెలియజేశారు.

గుర్రం మాల్యాద్రికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-కందుకూరు: నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరుగాంచిన వలేటివారిపాలెం మండలం, నూకవరం గ్రామ నివాసి గుర్రం మాల్యాద్రి నెల్లూరు జిల్లా టెలికాం బోర్డు అడ్వయిజరీ కమిటీ మెంబర్ గా నియమితులైన శుభసందర్భంగా పట్టణంలోని గుర్రం మాల్యాద్రి పొగాకు కంపెనీ వద్ద శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే తెలిపారు.కమిటీలో సభ్యులుగా అవకాశం కల్పించిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో దువ్వూరి రమేష్ చంద్ర , కసుకుర్తి నవరత్నం , గడ్డం నవీన్ , ఆలూరి ఆనంద్ , జడ రవీంద్రబాబు తదితరులున్నారు.



సన్మానిస్తున్న దృశ్యం

'టిఆర్ఆర్'లో హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-కందుకూరు: టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అమృత మహా విద్యాలయ, అమృతపురి, కేరళ వారి సహకారంతో సైన్స్ విద్యార్థిని విద్యార్థులకు వర్చువల్ విధానం ద్వారా హ్యాండ్స ఆన్ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్రం, వృక్ష శాస్త్రం, జంతు శాస్త్రాల్లో ఉన్న ప్రయోగాలను వర్చువల్ పద్ధతిలో విద్యార్థినీ విద్యార్థులకు ప్రదర్శించి వారికి అర్థమయ్యే విధంగా శిక్షణ అందించడం జరిగింది. సంక్లిష్టమైన, ఖరీదైన సైన్స్ ప్రయోగాలను విద్యార్థులకు ఆన్లైన్ ద్వారా సులువైన పద్ధతుల ద్వారా అర్థమయ్యే విధంగా బోధించడం ఈ వర్క్ షాప్ ప్రధాన ఉద్దేశం. ప్రొఫెసర్ పిఎఫ్ సనిష్ ,ఎన్. నిజిన్ విద్యార్థిని విద్యార్థులకు సరళమైన పద్ధతులు ద్వారా సైన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు.కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. రవికుమార్, వి కృష్ణ శర్మ, డాక్టర్ శ్రీహరి, డాక్టర్ కె.వి పద్మావతి, హనుమంతరావు, డాక్టర్ ఎం తిరుపతి స్వామి, బాలు నాయక్, అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడపాలి

ప్రజాశక్తి-కందుకూరు: ప్రాంతీయ రవాణా శాఖ అధికారి వారి కార్యాలయం కందుకూరులో శుక్రవారం స్కూల్ , కాలేజీ బస్సు డ్రైవర్లకు , ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ రవాణా శాఖ అధికారి టి వి ఎన్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కూల్ బస్ డ్రైవర్ , ఆటో డ్రైవరు రోడ్ సేఫ్టీ రూల్స్ ను తప్పనిసరిగా తూచా త ప్ప క ుం డా పాటించాలన్నారు. ముఖ్యంగా స్కూల్ బస్సు డ్రైవర్లు వెహికల్ స్టార్ట్ చేసేటప్పుడు చుట్టుపక్కల చూసి జాగ్రత్త వహించి ముందుకు వెళ్లాలని అదేవిధంగా ఓవర్ స్పీడ్ వెళ్లకుండా , సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తూ డ్రైవింగ్ చేయకూడదని తెలియజేశారు. వాహనాల తనిఖీ అధికారి చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ఎవరైతే బాధ్యతారాహిత్యం గా వాహనం నడిపిన అట్టి వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.



మాట్లాడుతున్న రవాణాశాఖ అధికారి

గిరిజన విద్యార్థుల జీవితాలతో చెలగాటం

ప్రజాశక్తి-నెల్లూరు. :గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ టీచర్ల న్యాయమైన సమస్యలకు ప్రభుత్వం పరిష్కారం చూపించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ గిరిజన విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడటం సరికాదని సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు హితవు పలికారు. గిరిజన గురుకులాల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ టీచర్ల సమ్మెలో భాగంగా శుక్రవారం విఆర్‌సి సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల రిబ్బన్లు ధరించి నిరసన ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.



వినూత్నంగా నిరసన తెలుపుతున్న దృశ్యం

అనంతరం సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వానికి మంచి బుద్ధి కలిగించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా టీచర్ల ఆందోళనకు మద్దతు తెలుపుతూ సిపిఎం నెల్లూరు నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు మాట్లాడారు.గిరిజన గురుకుల టీచర్స్ యూనియన్ నాయకులు మంజు భార్గవి మాట్లాడారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ బలహీన వర్గాల అభ్యున్నతికి భారత రాజ్యాంగంలో రిజర్వేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. . కార్యక్రమంలో టీచర్స్ యూనియన్ నాయకులు తార,కేవీ రమణ, నాయకులు కె. శ్రీనివాసులు, సుబ్బలక్ష్మి, కళ్యాణి, సుభాహాని బేగం, రాజ్యలక్ష్మి, సునీల్, కృష్ణ, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా ఎస్‌బిఐ శాఖ

ప్రజాశక్తి-కందుకూరు:మండలంలోని మాచవరం గ్రామంలోని పంచాయతీ ఆఫీస్ దగ్గర రైతులతో సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ అధికారి రాము , డాక్రా గ్రూపులో సంబంధించి ఏపీఎం, గ్రామ పెద్దలు సూరం చిరంజీవి రెడ్డి, దండే కోటేశ్వరరావు, జై చంద్రారెడ్డి పాల్గొన్నారు. మాచవరం బ్యాంకు మేనేజర్ రాజశేఖర్ మాట్లాడుతూ రైతులకు కావలసిన అన్ని రకాల లోన్లు, డాక్రా గ్రూపులకు సంబంధించిన అన్ని రకాల లోనూ ఇవ్వడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఏపిఎం సురేష్ మాట్లాడుతూ డ్వాక్రా గ్రూపులకు మాచవరం బ్రాంచ్ ద్వారా లోన్లు ఇప్పించడానికి సిద్ధమని చెప్పారు. ఏఓ రాము మాట్లాడుత రాష్ట్ర ప్రభుత్వ ద్వారా 50శాతం సబ్సిడీపై రైతులకు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కందుకూరు శాఖ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గేదలు, గొర్రెల పెంపకానికి కుటీర పరిశ్రమల ద్వారా కోటి రూపాయల దాకా లోను సబ్సిడీపై ఇస్తామన్నారు.



తూము పరిశీలన

ప్రజాశక్తి - లింగసముద్రం:రాళ్లపాడు రిజర్వాయర్ కుడి కాలువ స్టాప్ లాగ్ వద్ద జరుగుతున్న మరమ్మతు పనులను మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దివి శివరాం శుక్రవారం పరిశీలించారు.రెండు వారాల క్రితం స్టాప్ లాగ్ గేట్ 20 అడుగుల లోతు నీటిలో జారి పడటంతో కుడికాలువకు నీటి ప్రవాహం నిలిచిపోయింది. గేటును పైకి లేపడానికి అధికారులు విఫల యత్నాలు చేసిన తర్వాత దిగ్గజ సంస్థ మేఘా ఇన్ ఫ్రా రంగంలోకి దిగి ఎత్తిపోతల ద్వారా కుడికాలువకు నీరు అందించే పనులు చేపట్టింది. ఈ సందర్భంగా ఆయన కుడికాల వద్ద జరుగుతున్న పనులను ప్రాజెక్టు అధికారులు అడిగి తెలుసుకున్నారు. త్వరగా సమస్యను పరిష్కరించి రైతులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కుడికాలువకు నీటిని విడుదల చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.



పెండింగ్ బకాయిలు విడుదల చేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు:రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు సంబంధించిన పెండింగ్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఎఐఎస్ఎఫ్ డిమాండ్ చేసింది. శుక్రవారం ఎఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో హరనాథపురం కూడలి వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ షరీఫ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ ఇంజినీరింగ్ పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ 2100 కోట్లు వసతి దీవెన 1480కోట్లు పెండింగ్ లో ఉన్నాయని, తక్షణమే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. .కార్యక్రమంలో నగర అధ్యక్ష, కార్యదర్శులు శివమ్ వర్మ, హనీష్, నాయకులు అబ్దుల్, తౌసిఫ్, మౌలి,సోహెల్, దాస్ తదితరులు పాల్గొన్నారు.

పేదల బియ్యాన్ని కొల్లగొడుతున్న మాఫియా

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : పేదల ఆకలితెర్చేందుకే ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం పథకం ఏర్పాటు చేస్తే, దీనిని కొందరు తప్పుదారి పట్టిస్తున్నారని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పథకం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షల కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. కేజీ బియ్యం ప్రభుత్వం రూ.43 ఖర్చుచేస్తుంటే, పేదలకు రూ.10 చెల్లించి మాఫియా దోచుకుంటుదని విమర్శించారు. దేశంలోని మొదటి సారిగా నందమూరి తారక రామారావు, రెండు రూపా యలకు కిలోబియ్యం పథకాన్ని మన రాష్ట్రంలో 1983 లో ప్రవేశ పెట్టారన్నారు.వైసిపి ఐదేళ్ల కాలంలో దాదాపు 1.30 కోట్ల టన్నుల రేషన్ బియ్యం దేశం దాటి విదేశాలకు వెళ్లిందన్నారు. పేదలకు చెందాల్సిన వేల కోట్ల రూపాయలు మాఫియా జేబుల్లోకి వెళుతున్న ఈ పథకం పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధ్యయనం చేసి, దీనిలో మార్పులు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రేషన్ కార్డు దారులకు అప్షన్ ఇచ్చి బియ్యం కావాలనే వారికి బియ్యం ఇచ్చి,బియ్యం వద్దు అన్న వారికి కేజీ కి రూ.43 నగదు బదిలీ చేసే అంశాన్ని కూడా ప్రభుత్వాలు పరిశీలిం చాలన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు,ఈ పథకం అమలు పై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు లోతైన అధ్యయనం చేసి చట్టాల్లో మార్పులు తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.



చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి

జగన్ సిఎం అయ్యే వరకూ శ్రమిస్తాం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి :జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేయడమే ధ్యేయంగా అందరూ పనిచేయాలని ఆపార్టీ జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పొదలకూరు రోడ్డులో నూతనంగా నిర్మించిన వైసిపి జిల్లా కార్యాలయాన్ని జెడ్‌పి చైర్మన్ ఆనం అరుణమ్మ ప్రారంభించింది. కాకాణి గోవర్ధన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ పార్టీ జిల్లాలో పటిష్టంగా ఉందన్నారు. ఈనెల 27న జిల్లా వ్యాపితంగా నియోజకవర్గాల కేంద్రాల్లో విద్యుత్ బిల్లులపై ఆందోళన నిర్వహిస్తామన్నారు. ప్రజా సమస్యలపై సమరశీల పోరాటం నిర్వహిస్తామని, అందుకు పార్టీ కార్యాలయం కేంద్రంగా మారుతుందన్నారు. జిల్లాలోని అనుబంధ సంఘాల నాయకులను ప్రకటిస్తున్నామని అందరూ కలసి పనిచేయాలన్నారు. ప్రభుత్వం వ్యతిరేక విధానలపై దశల వారీగా ఆందోళనలు నిర్వహిస్తామన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంఎల్‌సిలు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి , మేరిగ మురళీధర్, మాజీ మంత్రివర్యులు అనిల్ కుమార్ యాదవ్ , మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య , రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, వెంకటగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి , నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి , మహమ్మద్ ఖలీల్ అహ్మద్, ఎల్లసిరి గోపాల్ రెడ్డి , కొండ్రెడ్డి రంగారెడ్డి , చిల్లకూరు సుధీర్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ మంత్రికాకాణి

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్

ప్రజాశక్తి-నెల్లూరు+ఎస్ఎఫ్ఐ 46వ జిల్లా మహాసభలను పురస్కరించుకొని శుక్రవారం మొదటి రోజు స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో విద్యాసదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్ హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆర్నెల్లు పూర్తి కావస్తున్నా విద్యారంగంలో ఉన్న ఏ సమస్యకు పరిష్కారం లభించలేదన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గతంలో రాష్ట్రంలో నిర్వహించిన యువగళం పాదయాత్రలో విద్యార్థు లకు అనేక సమస్యలను ప్రస్తావించడమే కాకుండా రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారన్నారు. ప్రధానంగా పెండింగ్‌లోని విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలను విడుదల చేస్తామన్నారు. జీఓ నెంబర్ 77 ని రద్దు చేస్తామని ఆర్భాటంగా హామీలిచ్చారని గుర్తు చేశారు. ఎన్నికలు పూర్తి రాష్ట్రంలో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆర్నెల్లు పూర్తి కావస్తున్నా విద్యా దీవెన, వసతి దీవన ప్రస్తావనే తీసుకురాలేదన్నారు. విద్యాదీవెన, వసతి దీవెన పథకాలపై ప్రశ్నిస్తే అప్పుడు ఇస్తాం.. ఇప్పుడు ఇస్తాం అని ప్రకటనలు చేస్తున్నారన్నారు. బకాయిలపై స్పష్టత ఇవ్వడం లేదన్నారు. బకాయిలు చెల్లించకపోవడం వల్ల ఈ సంవత్సరంలో డిగ్రీ పరీక్షలు రాసే పేద మధ్యతరగతి విద్యార్థులు ఫీజులు కట్టలేక ఎంతో మంది పరీక్షకు హాజరు కాలేకపోయారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నూతన విద్యా విధానం వల్ల విద్యార్థులకు అనేక నష్టాలు జరిగే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యారంగంలోని సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్త ఆందోళనకు సిద్ధం అవుతా మన్నారు. నేడు నగరంలో జరిగే ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలలో ప్రభుత్వాలు తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ సమస్యలన్నింటిపై చర్చలు నిర్వహించి వాటి పరిష్కారానికి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిం చుకుంటామన్నారు.ఈ నేపథ్యంలో జిల్లా మహాసభలకు విద్యార్థులు విరివిగా పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సదస్సులో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు ప్రసన్నకుమార్

కేసుల సమాచారం అందజేయాలి

ప్రజాశక్తి-నెల్లూరు:వ్యాధి నిరోధక టీకా వేసిన అనంతరం ప్రతికూల ఘటనల చోటు చేసుకుంటూ ఆ కేసుకు సంబంధించిన సమాచారాన్ని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారికి తెలియజేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టరు ఎం.పెంచలయ్య సూచించారు. శుక్రవారం నగరంలోని డిఎంహెచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి అధ్యక్షతన వ్యాధి నిరోధక టీకాల వేసిన తరువాత ప్రతికూల సంఘటనల సలహా సంఘ సమావేశం" నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేసిన అనంతరం కొన్నిసార్లు కొంత మంది పిల్లలకు వేసిన చోట నొప్పి, వాపు, జ్వరం వంటివి వస్తుంటా యన్నారు. కొన్ని ఎటువంటి మందులు వాడకుండానే వాటంతట అవే తగ్గిపోతుం టాయి, వీటిని తేలికపాటి ఏఈఎఫ్ఐగా గుర్తిస్తారన్నారు. మరి కొంత మందికి మందులు వాడవలసి వస్తుందన్నారు. ఆసుపత్రి లో చేర్చి చికిత్స చేయాల్సి ఉంటుంద న్నారు. పోలియో సర్వ్ లెన్స్ అధికారిణి డాక్టరు మౌనిక మాట్లాడుతూ కేసులు సంభవిం చడానికి గల నిర్ధిష్ట కారణాలను 5 రకాలుగా విభజిస్తా రన్నారు. సమావేశంలో ప్రొఫెసర్ డాక్టరు యు.అనీల, డాక్టర్లు బి.కృష్ణమూర్తి, కె చిరంజీవి, పి యశోధర, అమరేంద్రనాథ్ రెడ్డి, డెమో శ్రీ కె కనకరత్నం, ఎస్ఓ కె సహన, కోల్డ్ చైన్ ఆఫీసర్ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



జిల్లా వైద్యాధికారి డాక్టరు ఎం.పెంచలయ్య

భూస్వామి ఆధీనంలో పేదల భూములు

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరుకు చెందిన ఓ భూస్వామి గుప్పెట్లోని పదకొండు నిరుపేదల భూములను విడిపించాలని సిపిఎం నాయకులు రెవెన్యూ అధికారులకు శుక్రవారం ఫిర్యాదు చేశారు. వివరాలిలా... గుడ్లూరు గ్రామ పరిధిలోని సర్వే నెంబరు 551, 549 గల నంబర్లలో ఉన్న 10 ఎకరాల భూములు భూమి కొనుగోలు పథకంలో భాగంగా 2007వ సంవత్సరంలో పేరా రెడ్డి మాల్యాద్రి రెడ్డి అనే వారి దగ్గర ప్రభుత్వం కొనుగోలు చేసి 12 దళిత కుటుంబాలకు అప్పట్లో పంపిణీ చేసింది. పంపిణీ చేసిన అనంతరం భూమి కొలతలు వేసి లబ్ధిదారులకు స్వాధీనం చేశారు. ఆర్థిక అసమానతల కారణంగా లబ్ధిదారులు వెంటనే పంట భూములను సాగు చేయలేదు. దీంతో పేదల భూముల సమీపంలో ఉన్న గుడ్లూరుకు చెందిన కె.సుబ్బారావు అనే భూస్వామి వాటిని ఆక్రమించి వాటికున్న సరిహద్దులను చెరిపివేసి భూమిని చదును చేశాడు. మిరప, పత్తి, మినుము తదితర వాణిజ్య పంటలు సాగు చేస్తూ లబ్ధి పొందుతున్నారు. ప్రభుత్వం తమకిచ్చిన భూములను భూ స్వామి దౌర్జన్యంగా స్వాధీనం చేసుకోవడం పై దళిత వర్గాలకు చెందిన అధికారులు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయింది. భూస్వామికి ఉన్న రాజకీయ పలుకుబడి ఉపయోగించి రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకుని పేద దళిత లబ్ధిదారులను ఆక్రమించిన పొలంలోకి రానివ్వకుండా అడ్డుకోవడంతో దిక్కుతోచని దళితులు అధికారులు, నాయకుల చుట్టూ తిరుగుతూ విసిగి వేసారి భూములపై ఆశలు వదులుకున్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సుల కారణంగా రెవెన్యూ అధికారులను కలిసి పేదలు ఆక్రమణకు గురైన తమ భూములను సాధించి తమకు అప్పగించాలని, ప్రభుత్వానికి అమ్మిన రైతు కుటుంబం మాల్యాద్రి రెడ్డి సహకారంతో స్థానిక సిపిఎం నాయకులను కలిసి వారి ద్వారా సమస్య పరిష్కారం చేయాలని తహశీల్దార్ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ప్రస్తుతం ఆ భూముల విలువ కోటి యాభై లక్షలు ఉంటుందని భూమి సాగుదారులు అంచనా వేశారు.

మాజీ మంత్రి 'కాకాణి'కి సన్మానం



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : నెల్లూరు నగరంలో వైసిపి జిల్లా కార్యాలయంలో ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా అధ్యక్షులు కాకాణి గోవర్ధన్ రెడ్డిని ఆత్మకూరు నియోజకవర్గ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. కాకాణిని కలిసిన వారిలో నాగులపాటి ప్రతాప్ రెడ్డి, పులిమి వెంకటరమేష్ రెడ్డి, పాలెటి వెంగళరెడ్డి, గడ్డం శ్రీనివాసులురెడ్డి తదితరులున్నారు.

విద్యుత్ వినియోగదారులకు అవగాహన

ప్రజాశక్తి-కోవూరు : మండలంలోని ఇనమడుగు గ్రామంలో శుక్రవారం ఎస్సి, ఎస్టి విద్యుత్ వినియోగదారులకు ప్రధానమంత్రి సూర్యఘర్ బిజిలీ యోజన పథకంపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ట్రాన్స్కో డిఇ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ సోలార్ పథకాన్ని సంబంధిత విద్యుత్ వినియోగదారులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ట్రాన్స్కో ఎఇ రమేష్, విద్యుత్ సిబ్బంది ఉన్నారు.

నిబంధనలు పాటించాలి

ప్రజాశక్తి-బిట్రగుంట : నూతనంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలను వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ బొజ్జ పేర్కొన్నారు. శుక్రవారం బోగోలు బజాజ్ సెంటర్ వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టాలను తప్పనిసరిగా పాటించాలని, చట్టాలను వ్యతిరేకిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

పేదలకు దుస్తులు పంపిణీ



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఎడ్వర్డ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ట్రస్ట్ నిర్వాహకులు పి.ఎడ్వర్డ్, చర్చి పాస్టర్ జాన్‌పాల్ శుక్రవారం శాంతినగర్ కాలనీకి వెళ్లి పేదలకు క్రిస్మస్ పండగ సందర్భంగా దుస్తులు పంపిణీ చేశారు. ఎడ్వర్డ్ మాట్లాడుతూ చలికాలం అధికంగా ఉండటంతో పేదలకు దుస్తులు అందజేయాలని చర్చి పాస్టర్ జాన్‌పాల్ కోరడంతో ట్రస్ట్ తరుపున అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు ఏర్పాటు చేయొద్దు..

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో అనుమతి లేకుండా కొందరు విచ్చలవిడిగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంపై అనేక ఇబ్బందులు పడుతున్నట్లు కొందరు ప్రయాణికులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో ఎంపిడిఓ పి వెంకటేశ్వర్లు శుక్రవారం పరిశీలించారు. కావలి, కందుకూరు బస్టాండ్ కూడలిలో ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వల్ల ఎదురుగా వచ్చే వాహనాలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉందన్నారు. దుకాణాలు ఏర్పాటు చేసుకున్న దారి నిర్వాహకులు వెంటనే వాటిని తొలగించాలని, జరుపుకొని రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులు దుకాణా దారులని హెచ్చరించారు.

ఆర్టిసిలో డోర్ డెలివరీ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : ఎపిఎస్ ఆర్టిసి అందిస్తున్న పార్సెల్ కొరియర్ సరుకు రవాణా సేవల గురించి ఆర్టిసి కార్మికులు విస్తృతంగా ప్రచారం చేయాలని జిల్లా ప్రజా రవాణాధికారి (డిపిటిఒ) మురళీబాబు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కావలి డిపోలో డోర్ డెలివరీ మాసోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారిగా ఎపిఎస్ ఆర్టిసి సరకు రవాణా సేవలను ప్రారంభించిందన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (కమర్షియల్) దివ్యకామాక్షి, కావలి డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కల్పన, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) బాషా మొహిద్దీన్, కావలి బస్టేషన్ ఇంచార్జి రమేష్ బాబు, రీజియన్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పెంచలయ్య, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రవిప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ పరీక్షల్లో ఐదుగురు డిబార్

ప్రజాశక్తి-వెంకటాచలం : మండలంలోని కాకుటూరు వద్ద ఉన్న విఎస్‌యు పరిధిలోని అనుబంధ కళాశాలల్లో డిగ్రీ పరీక్షల్లో ఐదుగురు విద్యార్థులు డిబార్ అయినట్లు పరీక్షల నిర్వహణ అధికారి డాక్టర్ ఆర్ మధుమతి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఒకటో సెమిస్టర్ పరీక్షల్లో మొత్తం 8627 మంది విద్యార్థులకు గాను 7853 మంది హాజరయ్యారు. 774 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.

పలువురికి కాకర్ల సంహిత్ పరామర్శ

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎంఎల్ఎ కాకర్ల సురేష్ తనయుడు కాకర్ల సంహిత్ శుక్రవారం మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ముందుగా స్థానిక పట్టణంలోని మాజీ సర్పంచ్ ఎస్‌కె రియాజ్ సమీప బంధువు ఎస్‌కె యస్థాని అమెరికాలో గత 7 నెలల క్రితం చనిపోగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారి బిడ్డలకు అండగా ఉంటామని తెలిపారు. అలాగే మండలంలోని ఆర్లపడియ పంచాయతీ కొటాయపల్లి గ్రామానికి చెందిన జొన్నలగడ్డ నారాయణ పెళ్లైన వారం లోపలే ప్రమాదంలో కాలు విరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వారి కుటుంబాన్ని పరామర్శించి ఆదుకుంటామని వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చితనబోయిన బయన్న, మైనారిటీ నాయకులు షేక్.రియాజ్, యువ నాయకులు సంధాని, శివకృష్ణ, ఆర్లపడియ టిడిపి నాయకులు కృష్ణారెడ్డి, తమ్మినేని మనో ప్రకాష్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయాలి

ప్రజాశక్తి-కావలి : వ్యవసాయ శాస్త్ర పితామహులు, భారతరత్న ఎంఎస్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేసి, రైతులకు సాయం చేయాలని రైతు సంఘాల సమైక్య కావలి డివిజన్ అధ్యక్షులు ఎం.మాలకొండారెడ్డి ప్రభుత్వాలను కోరారు. జాతీయ రైతుల సదస్సు హైదరాబాద్‌లోని ఛాంబర్ ఆఫ్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన మహాసభలో కావలి నుండి మాలకొండారెడ్డి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో జాతీయ రైతు సంఘాల (సీఫా) వ్యవస్థాపకులు పెద్దిరెడ్డి చెంగల్రెడ్డి జాతీయ అధ్యక్షులు జి.ఎస్.పాటిల్, రాష్ట్ర రైతుసంఘాల సమైక్య అధ్యక్షులు సి.కోటిరెడ్డి, జాతీయ కార్యదర్శి రైతు నరేంద్ర పాల్గొన్న ఈ సదస్సులో అన్ని రాష్ట్రాల నుంచి ఈ సదస్సుకు విరివిగా ప్రతినిధులు పాల్గొన్నారు.

పాడి రైతులు చొరవ తీసుకోవాలి

ప్రజాశక్తి-కోవూరు : గ్రామాల్లో మేలుజాతి పశువుల ఉత్పత్తిపై సంబంధిత పాడి రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని కోవూరు పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. మండలంలోని గంగవరం గ్రామంలో శుక్రవారం జిల్లా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఎస్ఇపి యాక్షన్ ప్లాన్ కింద ఉచిత గర్భకోశ వ్యాధి పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ లక్ష్మీకుమారి ప్రారంభించారు. అనంతరం డాక్టర్ ప్రీతి సాల్మన్, డాక్టర్ షబానా రైతులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు ఉన్నారు.

శ్రీనివాస రామానుజన్ జయంతి

ప్రజాశక్తి-కోవూరు : కోవూరులోని కోనమ్మ తోటలో ఉన్న న్యూ లిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శ్రీ శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ముందస్తుగా శుక్రవారం మ్యాక్స్ ఎక్స్‌పో- 2024ను కోవూరు ఎస్ఐ రంగనాథ్‌గౌడ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వై.నందకిషోర్, డైరెక్టర్ అనిత, మండల స్పోర్ట్స్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు గాదిరాజు అశోక్ కుమార్ మాట్లాడారు. అనంతరం టిడిపి సీనియర్ నాయకులు సూరిశెట్టి శ్రీనివాసులు సూచనలు చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.కోటయ్య, ఇన్‌ఛార్జి విజయలక్ష్మి, ఉపాధ్యాయులున్నారు.

ప్రజలకు అమిత్‌షా క్షమాపణ చెప్పాలి



నిరసన తెలియజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి-ఉదయగిరి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ శుక్రవారం సిపిఎం, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రాంతీయ కార్యదర్శి కోడె రమణయ్య రైతుసంఘం నాయకులు కాకు వెంకటయ్య వారు మాట్లాడుతూ భారతదేశానికి రాజ్యాంగాన్ని ఏర్పాటు చేసిన మహోన్నత వ్యక్తిని హోంమంత్రి చులకనగా మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. అంబేద్కర్‌పై చేసిన వ్యాఖ్యలు ఉపసంహరించుకొని రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. బడుగు బలహీన వర్గాలకు ఈ దేశంపై హక్కు కల్పించి ఎన్నో పోరాటాలు చేసిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి సత్తెనపల్లి బాలయ్య, ప్రజాసంఘాల నాయకులు ఫడ్స్ రమణయ్య, సత్తెనపల్లి శ్రీరాములు, తిరుపతి, మహిళ నాయకురాలు కాకు కళ్యాణి, సిపిఎం, ప్రజాసంఘాల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : పార్లమెంట్‌లో అంబేద్కర్‌ను అవమానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కోరుతూ శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి అన్వర్‌బాషా మాట్లాడుతూ పార్లమెంటులో రాజ్యాంగం అవిష్కరణ 75వ వార్షికోత్సవం సందర్భంగా భారత పార్లమెంటులో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని సిపిఎం తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోంశాఖ మంత్రి వెంటనే తన పదవికి రాజీనామా చేసి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. సిపిఎం మండల కమిటీ సీనియర్ నాయకులు వేము పెంచలయ్య మాట్లాడుతూ భారతదేశంలో అన్ని వ్యవస్థలకు సంబంధించి కులాలకు మతాలకు అతీతంగా అన్నివర్గాల ప్రజల సంక్షేమం కోసం రాజ్యాంగాన్ని రూపొందించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌ను కించపరిచే విధంగా, రాజ్యాంగం ప్రకారం ఎన్నికైన అమిత్‌షా తూలనాడడం సరైనది కాదన్నారు. కార్యక్రమంలో సిపిఎం అనంతసాగరం కార్యదర్శి కె.జక్రయ్య, లింగంగుంట కార్యదర్శి కనగల శ్రీనివాసులు, సిపిఎం సభ్యులు ఎస్‌డి సంధాని, పెంచలయ్య, మస్తాన్, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.



అనంతసాగరంలో...

'యుటిఎఫ్' క్రీడా సంబరాలు

ప్రజాశక్తి-అనంతసాగరం

ఎపి ఐక్య ఉపాధ్యాయ సంఘం ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన స్వర్ణోత్సవ క్రీడా సంబరాలు నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా స్థాయిలో జావెలిన్ త్రో విభాగంలో మొదటి స్థానం పొందిన మండల ఉపాధ్యాయులు పట్టెడ. మురళీ ఎస్.ఎ. తెలుగు, నాగినేని.మస్తానయ్య, ఎస్.ఎ. సోషల్‌లను ఆత్మకూరు ప్రాంతీయ కార్యాలయంలో అనంతసాగరం, ఆత్మకూరు మండల శాఖల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. షీల్డ్, మెడల్స్‌ను బహూకరించారు. అధ్యక్షుడు వుద్దిబోయిన వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన మన సంఘం పెద్దఎత్తున క్రీడాసంబరాలు జరిపి ఉపాధ్యాయుల్లో ఐక్యతను చాటాయని, రాష్ట్ర వ్యాప్తంగా శాఖోపశాఖలుగా విస్తరించి, బలమైన సంఘంగా ఏర్పడి ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో తనదైన ముద్ర వేసిందన్నారు. జిల్లా కార్యదర్శి ఎం.గంగాధర్ మాట్లాడుతూ మన సంఘం చేస్తున్న పోరాటాల ఫలితమే నేడు ఉభయగోదావరి జిల్లాల టీచర్ ఎంఎల్‌సి బొర్రా గోపిమూర్తి గెలుపు ఒక నిదర్శనమని, శాసనమండలిలో యుటిఎఫ్ తరపున గెలిచిన సభ్యులు అలుపెరగని పోరాటం చేస్తున్నారని తెలియజేశారు. సీనియర్ నాయకులు పార్లపల్లి.సుధాకర్ మాట్లాడుతూ సామాజిక కార్యక్రమాల్లో ముందుంటుందని, పాఠశాలలను కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి.శివప్రసాద్, హెచ్.హరికృష్ణ, కె.పెంచలయ్య, ఎస్.కె.ఖాదర్ భాషా, ఎస్.మురళి, తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న నాయకులు



ఎక్సైజ్ సిఐకి వినతిపత్రం ఇస్తున్న ప్రజాసంఘాల నాయకులు

మద్యంషాపు తొలగించాలని వినతి

ప్రజాశక్తి-కందుకూరు

వలేటివారిపాలెం మండలంలోని పోకూరు అంబేద్కర్ నగర్ ప్రక్కనే ఇటీవల ఏర్పాటు చేసిన మద్యం షాపును తక్షణమే తొలగించాలని సిఐటియు ,వ్యవసాయ కార్మిక సంఘం, కెవిపిఎస్ ల ఆధ్వర్యంలో శుక్రవారం కందుకూరు ఎక్సైజ్ ఆఫీసులో ఎక్సైజ్ సిఐ వెంకట్రావు కి వినతిపత్రం ఇచ్చారు.అంబేద్కర్ నగర్ కాలనీవాసులంతా కూలినాలి చేసుకుని తన కుటుంబాలను పోషించుకోవలసి వస్తుందని, కాలనీ ప్రక్కనే మద్యం షాప్ ను ఏర్పాటు చేస్తే వచ్చిన కూలి డబ్బులు అంత మద్యం షాప్ కే దళితులంతా సమర్పించాల్సి వస్తుందని ప్రజాసంఘాల నాయకులు జీవీబీ కుమార్, జీ.వెంకటేశ్వర్లు, ఆ గ్రామ ఎంపీటీసీ గౌరవ సలహాదారులు నూక తోటి వీరనారాయణ లు సిఐ కి వివరించారు. ఈపాటికే ఇటీవల కాలంలో ఏర్పాటు చేసిన మద్యం షాపును తక్షణమే తొలగించాలని స్థానిక శాసనసభ్యులకు కూడా విన్నవించుకున్నామని తెలిపారు. కాలనీ ప్రక్కనే కాకుండా మరో ప్రాంతంలో ఏర్పాటు చేస్తే తమకు అభ్యంతరం లేదన్నారు. దానిపై స్పందించిన సిఐ 20 రోజుల్లో అక్కడ నుండి మరో ప్రాంతానికి తరలిస్తామని హామీ ఇచ్చారు. కాలనీవాసులతోపాటు కెవిపిఎస్ నాయకులు పర్రే భాస్కర రావు, వ్యకాసం నాయకులు దువ్వూరి జాన్, చేవూరు లోకేష్ తదితరులున్నారు.

విఆర్ఎ కారుణ్య నియామకం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



నియామక పత్రం అందజేస్తున్న తహశీల్దారు

మండలంలోని బోయలచిరువెళ్ల గ్రామం యేసుపోగు శ్రీనివాసులు గ్రామ రెవెన్యూ సహాయకునిగా విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా మృతి చెందడంతో యేసుపోగు శ్రీనివాసులు కుమారుడు విష్ణువర్ధన్‌కు కారుణ్య నియామకం ద్వారా విఆర్ఎగా ఉద్యోగ అవకాశం కల్పించారు. ఈ మేరకు తహశీల్దారు సుధీర్ విష్ణువర్ధన్‌కు విఆర్ఎగా నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు స్వరూప్, విఆర్ఓ హరిబాబు, తదితరులు ఉన్నారు.

రైతులకు అండగా టిడిపి ప్రభుత్వం

ప్రజాశక్తి-వరికుంటపాడు

రైతులకు తెలుగుదేశం ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందని మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని విరువూరు రైతు భరోసా కేంద్రంలో ఫెంగల్ తుపాన్‌తో నష్టపోయిన రైతులకు 80శాతం సబ్సిడీతో శనగ విత్తనాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతోపాటు ప్రభుత్వం కొనుగోలు చేసి రైతుల ఖాతాలలో నగదును జమచేస్తుందన్నారు. ఈ విధంగా అందిస్తున్న ప్రభుత్వం ఎప్పుడు ఎక్కడా చూడలేదని రైతుల కోసం రాయితీ విత్తనాలు, రాయితీపై ఎరువులు వంటివి అందిస్తూ అన్నదాత అభివృద్ధికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రవికుమార్ విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ శారద, తెలుగు యువత ముజే లక్ష్మీనారాయణ, కృష్ణంరాజుపల్లి సర్పంచ్ నారాయణ, టిడిపి నాయకులు మాలెం హజరత్ రెడ్డి, భాను, తిరుపతిరెడ్డి రఘురాముల్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



రైతులకు ఎరువులు అందజేస్తున్న దృశ్యం

పునరావాస కేంద్రంగా సచివాలయం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని అనుమసముద్రంపేట గ్రామ పంచాయతీకి సంబంధించిన ఎఎస్‌పేట బిట్-2 సచివాలయం వలస కూలీల పునరావాస కేంద్రంగా మారింది. గత ప్రభుత్వం అనుముసముద్రంపేట గ్రామపంచాయతీని రెండు సచివాలయాలుగా ఏర్పాటు చేసింది. అందులో ఎఎస్‌పేట బిట్-1 సచివాలయ కార్యాలయం మాత్రమే ప్రారంభానికి నోచుకుని అక్కడే రెండు సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ కార్యకలాపాలు చేపడుతున్నారు. కానీ బిట్-2కు సంబంధించి ఎఎస్‌పేటలోని బిసి కాలనీకి సంబంధించిన ఏరియా, మజారా చందలూరు పాడు గ్రామానికి సంబంధించిన సచివాలయం ఇంతవరకూ ప్రారంభానికి నోచుకోలేదు. ఈ సచివాలయ బిల్డింగ్ సుమారు రూ.40 లక్షలతో రైతు భరోసా కేంద్రం, హెల్త్ క్లినిక్, సచివాలయం, తదితర ఆఫీసులకు సంబంధించి గత ప్రభుత్వ వైసిపి నాయకులు నిర్మించారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగా ఆ బిల్డింగ్ ప్రారంభానికి నోచుకోక వలస కూలీలకు, బిచ్చగాళ్లకు అడ్డాగా మారింది. అక్కడ అంతా మురుకు నీరుచేరి చెత్తాచెదారం నిలచి ఉండి ఆ ప్రదేశం అంతా దుర్భరంగా మారింది. కావున ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధికారులు గుర్తించి, ఇకనైనా ఆ సచివాలయ బిల్డింగ్‌ను ప్రారంభించి, ఎఎస్‌పేట బిట్-2 సచివాలయ సేవలను పునరుద్ధరించాలని, గ్రామ ప్రజలు కోరుతున్నారు.



పునరావస కేంద్రంగా మారిన సచివాలయ నిర్మాణాలు

సిపిఎం మహాసభల జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-కావలి : నెల్లూరులోని ఫిబ్రవరి 1, 2, 3వ తేదీల్లో జరిగే సిపిఎం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పిలుపునిచ్చారు. పట్టణంలోని సిపిఎం కార్యకర్తల సమావేశం శుక్రవారం శివరామ సుబ్బయ్య భవనం (సిపిఎం ఆఫీసు)లో పసుపులేటి పెంచలయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 46యేళ్ల తర్వాత 27వ రాష్ట్ర మహాసభలను జయప్రదం ప్రతికార్యకర్త చేయాలని పిలుపునిచ్చారు. సిపిఎం సీనియర్ నాయకులు ఎస్.వెంకయ్య, పి.తిరుపాలు, పట్టణ కమిటీ సభ్యులు వై.కృష్ణ మోహన్, జి.మధుసూదన్‌రావు, డివైఎఫ్ఐ నాయకులు పి.శ్రీనివాసులు, చెన్నయ్య, సిఐటియు నాయకులు వై.కృష్ణ మోహన్, షేక్.మస్తాన్, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న లక్కు కృష్ణప్రసాద్

రైతుసంఘం నాయకుల నిరసన

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

రైతుల సమస్యలను పరిష్కరించాలని ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూరు ఎపిఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద శుక్రవారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు లక్కు కృష్ణప్రసాద్ మాట్లాడుతూ అనంతసాగరం, చేజర్ల, ఎఎస్‌పేట, ఆత్మకూరు మండలాల్లో సుమారు 750 వ్యవసాయ మోటార్లకు రైతులు డబ్బు చెల్లించినప్పటికీ రైతులకు ట్రాన్స్‌ఫారాలు, విద్యుత్ వైర్లు, విద్యుత్ ఇంత వరకు ఇవ్వలేదని, కారణం అడిగితే ప్రభుత్వం సరఫరా చేయడం లేదని తెలపడం విడ్డూరంగా ఉందని తెలిపారు. మెట్ట ప్రాంతవాసులు మాత్రమే వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా అడుగుతారని, అటువంటి వారికి సకాలంలో విద్యుత్ మెటీరియల్ సరఫరా చేయకపోవడం అన్యాయమని రైతులు ఇబ్బందులు పడుతారని, అత్యవసరంగా మెటిరియల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఆయనవెంట రైతులు ఉన్నారు.

వైసిపి డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షుడిగా ప్రణీత్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



వైసిపి డాక్టర్స్ వింగ్ జిల్లా అధ్యక్షునిగా ఆత్మకూరు ఎస్ వి ప్రజావైద్యశాల ఎండి, వింజం దోరసానమ్మ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ప్రణీత్ ఎంపికయ్యారు. శుక్రవారం పార్టీ ప్రకటించి న నూతన అధ్యక్షుల జాబితాలో ఆయన పేరును డాక్టర్ వింగ్ జిల్లా అధ్యక్షునిగా ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వైసిపి డాక్టర్స్ వింగ్ అధ్యక్షునిగా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి, ఆత్మకూరు మాజీ ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. వైసిపి మరింత బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని, బాధ్యతలను సక్రమంగా నిర్వహించేందుకు అందరిని సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతానికి శ్రమిస్తానని ప్రణీత్ పేర్కొన్నారు.

ఆర్‌డిఒను కలిసిన మాలేపాటి



ప్రజాశక్తి-కావలి : కావలి రెవెన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయంలో ఆర్‌డిఒ ఎం.సన్నీ వంశీకృష్ణను శుక్రవారం రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు కలిసి, శాలువాతో సత్కరించారు. అనంతరం కావలి రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు సమస్యలపై సుదీర్ఘంగా చర్చించారు.

పలుచోట్ల రెవెన్యూ సదస్సులు



మర్రిపాడులో..

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని చాబ్రోలు, బ్రాహ్మణ పల్లి గ్రామాలలో గ్రామ రెవెన్యూ సదస్సును శుక్రవారం ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ అనిల్‌కుమార్ యాదవ్ నిర్వహించారు. ఆయన రైతుల వద్ద నుండి భూసమస్యలపై అర్జీలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో భూ సమస్యలను పరిష్కరించి రైతులకు పూర్తి హక్కులు కల్పించడమే రెవెన్యూ సదస్సుల లక్ష్యమన్నారు. కంప్యూటర్ అడంగల్‌లో పేర్లు చేర్పులు, మార్పులు నమోదు కోసం ఖాతానెంబర్ ఉండి పట్టాదారు పాసుపుస్తకాలు లేని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. భూమికి సంబంధించి అన్ని ఆధారాలు ఉంటే వెంటనే రికార్డుల్లో నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పుట్టం శ్రీనివాసులు రెడ్డి, రేవూరు సుధాకర్ రెడ్డి, మండల సర్వేయర్ సుదర్శన్ రెడ్డి, విఆర్ఓలు రాజశేఖర్ రెడ్డి, నవీన్, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు : ప్రతి గ్రామంలో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో వచ్చే అర్జీలను నిశితంగా పరిశీలించి వాటికి తగు పరిష్కారం చూపేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తహశీల్దార్ నిర్మలానందబాబా తెలిపారు. మండలంలోని పడుగుపాడు-2 సచివాలయం పరిధిలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని రైతులు తమ భూములకు సంబంధించి రెవెన్యూ సమస్యలు ఉంటే వాటిని లిఖిత రూపంగా ఈ సదస్సులో అందజేస్తే వాటిని పరిశీలించి సంబంధిత రైతుకు తగు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రాకేష్, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతులు ఉన్నారు.

ప్రజాశక్తి-విడవలూరు : మండల పరిధిలోని దండిగుంట గ్రామంలో శుక్రవారం తహశీల్దార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. గ్రామ ప్రజలు వారి సమస్యలను అర్జీల రూపంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం : మండలంలోని వంగల్లు సచివాలయంలో తహశీల్దార్ సోమ్లా నాయక్ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. పలు భూ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన వారి నుండి అర్జీలు స్వీకరించారు. సమస్యలను క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. సమస్యలకు పరిష్కార మార్గం చూపుతామని అర్జీదారులకు హామీనిచ్చారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు రఘురామయ్య, సర్పంచ్ రామయ్య, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిఐ వేమారెడ్డి

సైబర్‌క్రైమ్‌పై అవగాహన

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో విద్యార్థులకు సిఐ వేమారెడ్డి, ఎస్ఐ సైదులు, సైబర్‌క్రైమ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ వేమారెడ్డి మాట్లాడుతూ సైబర్‌క్రైమ్ గురించి విద్యార్థి దశ నుంచి తెలుసుకోవాలన్నారు. అదేవిధంగా బాలికలకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించారు. ఎస్ఐ సైదులు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, వాటిని ఉల్లంఘించిన వారికి చరిమానా తప్పనిసరిగా ఉంటుందని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మమ్మ, పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేరుస్తాం..

ప్రజాశక్తి-ఉదయగిరి : ఎన్నికల సమయంలో ఎంఎల్ఎ కాకర్ల సురేష్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఆయన తనయుడు కాకర్ల సంహిత్ శుక్రవారం కాలనీ వాసులకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాకర్ల సంహిత్ ఎన్నికల్లో కాలనీవాసులకు ఇచ్చిన హామీలపై టిడిపి నాయకులు అల్లూరి జ్యోతి అంకయ్య, గాజుల బాబు, మట్ల రామయ్య, లక్ష్మయ్యతో కాలనీలో పర్యటించారు. ముందుగా కాలనీకి విచ్చేసిన యువ నాయకులు సంహిత్‌కు అల్లూరి జ్యోతి అంకయ్య శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఎన్నికల హామీలు కాలనీవాసులకు నూతన భవనాలు నిరుద్యోగ నిర్మూలనకు అర్హులైన వారికి ఉద్యోగాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు అవసరమయ్యే చిన్నపాటి కుటీర పరిశ్రమలు ఏర్పాటుతో కాలనీవాసులను ఆదుకుంటామని హామీనిచ్చారు. ఎన్నికల అనంతరం ఇచ్చిన హామీలను గుర్తించుకొని కాలనీకి రావడంపై స్థానిక టిడిపి నాయకులు కాలనీవాసులు ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌కు తనయుడు కాకర్ల సంహిత్‌కు వారిని కాలనీకి తీసుకొచ్చిన రాష్ట్ర టిడిపి నాయకులు మన్నేటి వెంకటరెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మట్ల వెంకటేష్, సురేష్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



సంహిత్‌ను సన్మానిస్తున్న నాయకులు

28న సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరి మండల సర్వసభ్య సాధారణ సమావేశాన్ని 28న శనివారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ అప్పాజీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని ప్రజాప్రతినిధులు అన్నిశాఖల అధికారులు హాజరు కావాలని కోరారు. మండల అధ్యక్షురాలు మూలే పద్మజ వినయ్‌రెడ్డి అధ్యక్షతన కార్యక్రమం జరుగుతుందన్నారు.